ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 06.05.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.

2. రాష్ట్రంలో పలు కార్పోరేషన్లకు ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ల పదవులకు రాష్ట్ర ప్రభుత్వం పలు పేర్లు ప్రకటించింది. ఈ వివరాలను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈరోజు తెలియజేశారు.

3. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కోరారు.

4. నిజామాబాద్ జిల్లాలో రెండు కొత్త రోడ్డు ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

**రేవంత్ – ఖట్టర్**

హైదరాబాద్ మెట్రో రెండో దశకు ఆమోదం తెలపాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో రెండో దశ సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మెట్రో రెండోదశ, మెట్రో

మూడో దశపై కేంద్ర మంత్రితో చర్చించారు. ప్రస్తుతం మెట్రో మొదటి దశ ప్రభుత్వం పరిధిలో ఉండడంతో రెండు, మూడో దశల విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ ప్రాజెక్ట్ ను భారత ప్రభుత్వం – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

డెస్క్

**చైర్మన్లు**

రాష్ట్రంలో పలు నామినేటెడ్ పదవులను ప్రభుత్వం భర్తీ చేసింది. 18 కార్పొరేషన్లు, ఫెడరేషన్ లకు చైర్మన్ లను, 11 ఫెడరేషన్ లకు వైస్ ఛైర్మన్ లను నియమించారు. ఈ వివరాలను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ ఈ మధ్యాహ్నం ప్రకటించారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఛైర్మన్ గా బస్వరాజ్ శ్రీనివాస్, గీత కార్మికుల కార్పొరేషన్ ఛైర్మన్‌గా మోతుకూరి చంద్రశేఖర్ గౌడ్, పెరిక సహకార కార్పొరేషన్ ఛైర్మన్ గా దొంగారి వెంకటేశ్వర్లు, చేనేత అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ గా దూదెం వెంకటరమణ సహా పలు కార్పొరేషన్లకు, ఫెడరేషన్లకు చైర్మన్లను ప్రకటించారు.

**డెస్క్**

**శ్రీధర్ బాబు**

యువత నైపుణ్యాభివృద్ధితోనే తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యమవుతుందని ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈరోజు మంథనిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...

బైట్ ... శ్రీధర్ బాబు

పిటిసి, పెద్దపల్లి

**వాకిటి శ్రీహరి**

ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నారాయణపేట జిల్లా, మల్లేపల్లి గ్రామానికి వెళ్లే రహదారి నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...

Byte: మంత్రి వాకిటి శ్రీహరి

పిటిసి, మహబూబ్ నగర్

**పొన్నం ప్రభాకర్**

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రైతులకు ఇబ్బందుల లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈరోజు హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన రైతు వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈసారి మొక్కజొన్న, వరి దిగుబడి అధికంగా వచ్చిందని, రైతులకు ఇబ్బందులు లేకుండా గ్రామ గ్రామాన వేగంగా కొనుగోలు జరుగుతుందన్నారు.

పిటిసి, సిద్దిపేట

**సీతక్క**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి, చిన్నబోయినపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం చిన్నబోయినపల్లి గ్రామంలో ఒక కోటి 46 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించారు.

పిటిసి, ములుగు

**అడ్లూరి లక్ష్మణ్**

జగిత్యాల జిల్లాలో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా తడిసిన వరి ధాన్యం, మొక్కజొన్నలను సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. ధర్మపురి మార్కెట్ యార్డును సందర్శించిన మంత్రి, రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మార్కెట్ యార్డుల్లో ఉన్న వరి ధాన్యం, మొక్కజొన్నను వారం నుంచి పది రోజులలోగా పూర్తిగా కొనుగోలు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

పిటిసి, జగిత్యాల

**దామోదర్ రాజనర్సింహ**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామన్నారు.

పిటిసి, సంగారెడ్డి

**శంకుస్థాపన**

హైదరాబాద్, రాజేంద్రనగర్‌లోని ICAR-IIRR లో వరి పరిశోధనల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చే స్పీడ్ బ్రీడింగ్ ఫెసిలిటీకి ఐసిఎఆర్ డైరెక్టర్ జనరల్, డాక్టర్ మంగిలాల్ జాట్ ఈరోజు శంకుస్థాపన చేశారు. అలాగే, రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించేందుకు నిర్మించిన అత్యాధునిక 'విత్తన గోదాము'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యాధి రహిత బయో-ఫోర్టిఫైడ్ విత్తనాలను రైతులకు వేగంగా చేరవేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.

పిటిసి, హైదరాబాద్

**ధర్మపురి అర్వింద్**

నిజామాబాద్ జిల్లాలో రెండు కొత్త రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జాన్కంపేట్–నిజామాబాద్, ఇందల్వాయి–సిర్నాపల్లి మధ్య గూడ్స్ షెడ్‌ల వద్ద ఈ

ROB ప్రాజెక్టులను చేపట్టనున్నారు. కాగా ప్రజల అవసరాలను గుర్తించి ఈ ప్రాజెక్టులను "స్పెషల్ రైల్వే ప్రాజెక్ట్" కింద చేర్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి, రైల్వే శాఖకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో భూసేకరణ, అనుమతులు, టెండర్ల పనులు వేగవంతమై... ప్రాజెక్ట్ నిర్మాణం త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలతో పాటు రైలు–వాహన ప్రమాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు.

పిటిసి, కామారెడ్డి

**మంచిర్యాల ఎమ్మెల్యే**

అకాల వర్షాలతో మంచిర్యాల జిల్లా, లక్షెటిపేట మండలంలో మృతి చెందిన నలుగురు బాధిత రైతు కుటుంబాలను అన్నీ విధాల ఆదుకుంటామని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. అకాల వర్ష బీభత్సం వల్ల చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయలు, అదే విధంగా తాను వ్యక్తి గతంగా ఒక్కో కుటుంబానికి 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందచేస్తానని, అర్హులైన వారికి 5 లక్షల రూపాయలు రైతు బీమా కూడా ఇస్తామని తెలిపారు.

**బైట్... మంచిర్యాల ఎమ్మెల్యే, ప్రేమ్ సాగర్ రావు**

పిటిసి, మంచిర్యాల

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైస్ మిల్లర్లు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు.

**బైట్ ... ఆది శ్రీనివాస్**

పిటిసి, రాజన్న సిరిసిల్ల